# నీలగిరి వార్త



03

గురువారం
26.02.2026


## "చిన్నారి మృతి ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- అంబేద్కర్ సంఘం డిమాండ్



**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల సుమన్ డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించిన కుమ్మెర మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా జరిగిన ఈ దారుణ ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటన మానవత్వానికే మచ్చతెచ్చిందని పేర్కొన్నారు చిన్నారి మృతికి కారణమైన వారెవ్వరైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని అంబాల సుమన్ విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ,విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో,నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని,మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని,సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి, తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్,తదితరులు ఉన్నారు.




# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## - పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్ష.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన పట్టణ ప్రణాళిక ( టౌన్ ప్లానింగ్) విభాగానికి సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి వినతులపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు గ్రీవెన్స్‌లో అందజేసిన ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని సూచించారు. ఫిర్యాదులకు అనుగుణంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, అవసరమైతే నోటీసులు జారీ చేయాలని తెలిపారు. చట్టం నిర్దేశించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా, సమర్థవంతంగా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.అలాగే అనుమతులులేని నిర్మాణాలు, నియమావళి ఉల్లంఘనలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నగర అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం నాణ్యత రెండూ సమన్వయంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నుస్రత్, రజిత, టీపీఎస్, టీపీబీఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




# కుమ్మెర మల్లన్న జాతరలో వర్గీయులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- దాడిలో తీవ్రంగ నష్టపోయిన రజక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ బీసీ సాధికారిత సంఘం డిమాండ్!
- బుస్సాపూర్ శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ సాధికారిత సంఘం
- పొలాస నరేందర్ ఇంచార్జ్ ఉత్తర తెలంగాణ జిల్లాలు బీసీ సాధికారిత సంఘం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీసీ సాధికారిత సంఘ కార్యాలయం నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో సర్పంచ్ తూకా రాంరెడ్డి వర్గీయులు సామాజిక వర్గీయులైన రజకులపై జరిపిన దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి,దాడిలో 2 నెలల పాప మృతి చెందడం పట్ల సమావేశం పాప మృతికి సంతాపాన్ని ప్రకటించి,రజక వర్గీయులు గణేష్, చంద్రకళ పై క్రూరంగా దాడి జరిపి,పాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని,దాడిలో నష్ట పోయిన రజక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.తదుపరి బీసీ సాధికారిత సంఘం ముఖ్య నేతల సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు బీసీల సమస్యలపై ప్రసంగించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లాకు చెందిన ముఖ్య బీసీ నేతల సమావేశంలో బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ,స్థానిక ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని లేదా పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కల్పించలేక పోయారని,సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కేవలం 17 శాతం రిజర్వేషన్లను,మున్సిపల్, కార్పొరేషన్లో 31.4 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చినప్పటికీ సర్పంచ్ ఎన్నికల్లో 39.5 శాతంతో 5,013 స్థానాలను గెలుచుకోవడం జరిగిందని అలాగే మున్సిపల్ ఎన్నికల్లో 61.0 శాతంతో 64 చైర్మన్ స్థానాలను, 4 మేయర్ స్థానాలను బీసీలు ఐక్యమత్యంతో, రాజకీయ చైతన్యంతో గెలుచుకొని బీసీలు స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన సీట్ల కంటే రెట్టింపు సీట్లను గెలుచుకొని బీసీలు సత్తా చాటారన్నారు.బీసీలు రాజ్యాధికారం దిశగా పయనిస్తున్నారని బుస్సాపూర్ శంకర్ అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా బీసీ నేతలు కడారి రాములు, మారం కుమార్, తూపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్ లు మాట్లాడుతూ,గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, బీసీ రిజర్వేషన్ బిల్లుల అమలుకు కోర్టులు అడ్డు చెబుతున్నాయని,కేంద్రం బిల్లులను ఆమోదించడం లేదని,స్థానిక ఎన్నికలు నిర్వహణలో జాప్యం వల్ల కేంద్ర 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ!! 3,000 కోట్ల నిధులు 2024-2025, 2025-2026 సం!! నిధులు రద్దయ్యే ప్రమాదం ఉన్నదనీ కుంటి సాకులు చూపి పంచాయతీ,మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికలు జరిపి 2 కోట్ల పైన ఉన్న బీసీల గొంతు కోశారని,చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు పరిషత్ ఎన్నికలు జరపవద్దని,జరిపితే బీసీలు చూస్తూ ఊరుకోరని ,ఉద్యమిస్తారని నరేందర్ అన్నారు.పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ,బీసీల సంక్షేమం కోసం ప్రతి ఏడు బడ్జెట్లో 20,000 , బీసీ కులాలకు చెందిన కుల చేతి వృత్తులు రోజు రోజుకు అంతరించి పోతుండటంతో ఉపాధి కోల్పోతూ జీవనోపాధి కష్టంగా మారిందని,గతంలో మాదిరిగా దర్జాగా బ్రతకాలంటే, బీసీలకు చెందిన కార్పొరేషన్లకు,ఫెడరేషన్లకు బడ్జెట్లో తగిన నిధులు మంజూరు చేసి,పాలక వర్గాలను నియమించి,సబ్సిడీ పైన రుణాలను అందించి కనుమరుగవుతున్న బీసీల కుల చేతి వృత్తులు కాపాడాలన్నారు. సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు తూపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్,లింగం పెల్లి మల్లారం దేవయ్య,మాజీ కౌన్సిలర్స్ మారం కుమార్, సిరిగిరి రామచంద్రం,కొండ కనుకయ్య, ఉయ్యాల బూమయ్య, కడార్ల రాములు, పిన్నింటి హన్మాండ్లు,బిళ్ళ కృష్ణ,కనపర్తి సుధాకర్, బుర్ర దర్శ గౌడ్, చేను హేళపతి, చింతల కోటి రామస్వామి గౌడ్,కోరుదాల తిరుపతి, దండ్ల జాంపయ్య, ఎట్టెం సాయి కృష్ణ, మ్యాన రాజేష్, తూమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.







## వేములవాడ భీమేశ్వరుని సన్నిధిలో ప్రముఖ యాంకర్ సుమ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రముఖ యాంకర్ సుమ కనకాల బుధవారం వేములవాడ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర సంప్రదాయం ప్రకారం సుమ కోడె మొక్కును సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద మంత్రాలతో ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి గౌరవించారు.సుమ రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది, అభిమానులు ఆమెను చూసేందుకు ఆసక్తి కనబరిచారు ఇచ్చట ఆలయ సూపర్డేంట్ శ్రీనివాస్ శర్మ ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఓపెన్ జిమ్,26 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్,10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు ఇచ్చట వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు వట్టేంల సర్పంచ్ రంగు వెంకటేష్ నమిలిగుండుపల్లి సర్పంచ్ అంగన్వాడి టీచర్లు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.










## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. మీడియా అకాడమీ ఛైర్మన్ పదవీకాలం పొడిగింపు

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి (ఖ ాతీఱఅఱఱుం =వ.ఎ.ఎ) పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024, ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే.కాగా, జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారు.



# దోమల నివారణ చర్యలు తీసువడం లేదంటూ
# దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

## - దుండిగల్ సర్కిల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

దుండిగల్ సర్కిల్ బిజెపి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధి అన్ని గ్రామాలలో దోమల నివారణ పై గతంలో ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో కార్యాలయం ముందు బీజేపీ నాయకులు దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతనధర్నా నిర్వహించారు. గతంలో ప్రత్యేకంగా, మరియు మీడియా ద్వారా దోమల నివారణ పై ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ప్రజల కోరిక మేరకు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాడు బీఆర్ఎస్ పార్టీ నేడు కాంగ్రెస్ పార్టీ కలెక్షన్ ల మీద తప్ప ప్రజా సమస్యల మీద పట్టి లేని పాలన అయిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లిన దోమల అనేది కనిపించడం లేదు కానీ తెలంగాణలో హైదరాబాద్ చుట్టు పక్కల ఏ ఊరికి వెళ్ళిన బస్తీ వాసులతో గాని కుటుంబ సభ్యులతో కానీ దోమలు విపరీతంగా ఉధృతి పెరగడం వల్ల ప్రశాంతంగా ఆరు బయట కూర్చోనివ్వడం లేదు గతంలో చిన్నతనంలో ఓపెన్ మోరీలు ఉన్న పేడ తోని ఇంటి ముందు కల్లాపి చల్లిన చూడడానికి ఒక దోమ ఉండేది కాదు సాయంత్రం వేళలో భస్తి వాసులందరు ఆటలు పాటలు ఆకాశంలో నక్షత్రం లెక్కపెట్టుకుంటూ ప్రశాంతంగా గడిపేది. కానీ ప్రస్తుత రోజుల్లో ఆరుబయట ఏమో గాని ఇంట్లో అర్ధరాత్రి ప్రశాంతంగా నిద్ర పోదామన్నా ఐదు నెంబర్ ఫ్యాన్ పెట్టినా కూడా దోమల ఉధృతి భరించలేని పరిస్థితి ఉంది. కావున వెంటనే ఈ యొక్క దోమలు నివారణపై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని దోమల నివారణ కోసం చర్యలకు పాటుపడాలని బిజెపి తరఫున డిమాండ్ చేయడం జరిగింది దోమలు అంటే చెప్పడానికి చిన్న చూపు చులకన అనిపించవచ్చు కానీ కుటుంబ సభ్యులతో గానీ బస్తీ వాసులతో గాని ప్రశాంతంగా మానసికంగా కూర్చొని ఇంట్లో ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితి ఏర్పడింది ఇది ప్రతి ఒక్కరు ఇళ్లలో ఇదే సమస్య కావున ప్రతి మున్సిపల్ పరిధి ప్రతి గ్రామంలో ప్రతి గేటెడ్ కమ్యూనిటీలలో మెయిన్ రోడ్ల పొంటే కాకుండా గల్లీ గల్లీలో దోమలు నివారణ చర్యలు చేపట్టాలని దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ను మరోసారి మెమొరాండం ఇచ్చి కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏ మల్లేష్ యాదవ్,ధమ్మగారి ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు గారు ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా,బిజెపి సర్కిల్ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్ మున్సిపల్ కార్యదర్శి తలారి రాజ్ కుమార్,నాగమణి అతిల్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధ వారం రోజు ఉదయం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ లో భాగమైన.... నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా నియమించబడిన గుమ్మల శ్రీజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కూకట్పల్లి నియోజకవర్గం, నియోజకవర్గ పరిధిలోని సమస్యలు చేపట్టాల్సిన చర్యలపై అలాగే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా కూలంకుషంగా చర్చించారు. కూకట్పల్లి కూడలి వద్ద రానున్న ఫ్లై ఓవర్... చెరువుల సుందరీకరణ జే ఎన్ టీ యూ వద్ద రోడ్డు విస్తరణ మరియూ ఫ్లై ఓవర్ ప్రణాళికలు అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు.సమావేశం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జోనల్ , సర్కిల్ స్థాయిలో తమతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# న్యాయవాది రక్షితుడైతేనే ప్రజాస్వామ్యం రక్షితమవుతుంది
# సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్: "న్యాయవాది రక్షితుడైతే న్యాయం రక్షితమవుతుంది.. న్యాయం రక్షితమైతేనే ప్రజాస్వామ్యం రక్షితమవుతుంది" అని షాద్ నగర్ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ స్పష్టం చేశారు. బుధవారం షాద్ నగర్ కోర్టు ఆవరణలో 'అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్' సాధన కోసం చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ పలు కీలక అంశాలను లేవనెత్తారు:

**1. భయరహిత న్యాయవాద వృత్తి:**

న్యాయవాదులు ఎటువంటి భయం, బెదిరింపులు లేకుండా వాదించినప్పుడే కక్షిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని, కోర్టు అధికారులుగా వారికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

**2. వ్యవస్థపై విశ్వాసం:**

న్యాయవాదులపై దాడులు పెరిగితే న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం సడలుతుందని, ఒత్తిళ్లకు తలొగ్గకుండా పని చేయాలంటే రక్షణ కవచం అవసరమని అభిప్రాయపడ్డారు.

**3. చట్టంలో ఉండాల్సిన ప్రధాన అంశాలు:**

ప్రతిపాదిత అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్లో ఈ క్రింది నిబంధనలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు:
న్యాయవాదిపై దాడి జరిగిన వెంటనే ఆలస్యం లేకుండా నమోదు.
నిందితులకు కఠిన శిక్షలు, విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు.

**విధి నిర్వహణలో అడ్డంకులు సృష్టించే వారిపై కఠిన చర్యలు.**

తప్పుడు కేసుల నుండి రక్షణ మరియు బాధితులకు తగిన పరిహారం.
4. రాజ్యాంగబద్ధమైన హక్కులు:
రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ప్రకారం వృత్తి స్వేచ్ఛను, ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవన హక్కును న్యాయవాదులు కూడా కలిగి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. "మేము ప్రత్యేక హక్కులు అడగడం లేదు.. కేవలం చట్టబద్ధమైన రక్షణ మాత్రమే కోరుతున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

**పిలుపు:**

న్యాయం భయంతో నిలవదని, స్వతంత్ర న్యాయవ్యవస్థ మనుగడ కోసం న్యాయవాదులందరూ ఏకమై ఈ చట్టం




కోసం గళం ఎత్తాలని కంచి రాజగోపాల్ పిలుపునిచ్చారు. న్యాయవాదుల రక్షణ కేవలం ఒక వర్గానికి సంబంధించినది కాదని, అది మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణ కోసమని ఆయన పునరుద్ఘాటించారు.

# మాజీ సర్పంచ్ మాతృ మూర్తి అంతక్రియల్లో రోహిత్ రెడ్డి

**తాండూరు, పిబ్రవరి 25 నీలగిరి వార్త :**

మాజీ సర్పంచ్ మాతృ మూర్తి అంతక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరయ్యారు. బుధవారం తాండూరు మండలం అంతారం మాజీ సర్పంచ్ రాములు, సీనియర్ రిపోర్టర్ లక్ష్మన్ మాతృ మూర్తి నాగమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అంతక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు పట్లోళ్ల నర్సిములు, ఉమా శంకర్, సంతోష్ గౌడ్, వెంకటేష్ చారి, తదితరులు ఉన్నారు.



# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమం

## - భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు గౌరవ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ అన్న గారు "మోడీ గిఫ్ట్" గా విద్యార్థులకు అందజేస్తున్న సైకిల్ పంపిణీ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభివృద్ధి కోసం అనునిత్యం తనదైన శైలిలో సంజయ్ కుమార్ గారు కష్టపడుతున్నారని ఇటీవల ఏరియా ఆసుపత్రికి రెండు కోట్ల రూపాయలు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ సర్పంచ్ జుట్టు నరేష్ వార్డ్ మెంబర్లు కొమ్ము రణధీర్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం ఎదురు గట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి నమిలిగొండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరిసరాములు తోట శేఖర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల గౌతమ్ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ జంగం నరేష్ ముఖ్య నాయకులు జంగం వంశీ సామోజి గౌతమ్ కొత్తపెల్లి గంగాధర్ ముడారపు మహేందర్ శ్రీ రామోజీ శివ స్వామినేని అరవింద్ కొత్తపెల్లి చారి నాగుల ప్రమోద్ కొత్త విక్రమ్ ఉప్పుల రఘు పాలకుర్తి వెంకటేష్ గోపు ప్రవీణ్ రమేష్ కిషన్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు కి ఘనంగా పౌర సన్మానం

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

బుధవారం కేపిహెచ్బి డివిజన్ 4వ ఫేస్ లోని సిద్ధి వినాయక దేవాలయం నందు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు కి 4వ ఫేస్ మహిళా మండలి సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ పౌర సన్మానం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులతో ఆశీర్వాదం అందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు... ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో కార్పొరేటర్ గా ఉన్న పదేళ్ల కాలంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని భవిష్యత్తులో కూడా అందరం కలిసికట్టుగా పనిచేసి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.





# 29వ డివిజన్ కార్పొరేటర్ రజిని రవికి ఘన సన్మానం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**ఫిబ్రవరి 25:**

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 29వ డివిజన్ నుండి కార్పొరేటర్గా ఘన విజయం సాధించిన నిమ్మరాజుల రజిని రవిని మున్సిపల్ సిబ్బంది శుక్రవారం గ్రామంలోని ప్రధాన కూడలిలో ఘనంగా సన్మానించారు. పూలదండలు వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు. సన్మానానికి స్పందించిన రజిని రవి మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండాలంటే డివిజన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం అత్యంత అవసరమన్నారు. పరిసరాల శుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు అంకితభావంతో నిర్వహించే విధి ముఖ్య కారణమని పేర్కొన్నారు. "వాళ్లు లేకపోతే గ్రామంలో ప్రజల భద్రత, ఆరోగ్యం కష్టసాధ్యం" అని ఆమె స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడుతూ, వారి సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో కలిసికట్టుగా పనిచేస్తూ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సూపర్వైజర్, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధమైన విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్ద కోలాహలం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీలగిరి వార్త**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమవడంతో జిల్లావ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. తెల్లవారుజామునే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్టికెట్లు పరిశీలించుకుంటూ, చివరి నిమిషం పునశ్చరణలో నిమగ్నమయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల రాకపోకలతో కోలాహలం కనిపించగా, కొంతమంది తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పరీక్షలకు తీసుకువచ్చి ధైర్యం చెప్పారు. కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేసి విద్యార్థులను సమయానికి లోపలికి అనుమతించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల ను గుర్తించి సంబంధిత యజమానులకి అప్పగించిన పోలీసులు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

కెపిహెచ్ బి క్రైమ్ టీం పోలీసులు ఏసీబీ కేపీహెచ్ బి రవికిరణ్ రెడ్డి పర్యవేక్షణలో, సి ఐ ఆర్ పోర్టల్ సహాయంతో తప్పిపోయిన 23 మొబైల్ ఫోన్లను విజయవంతంగా గుర్తించి వాటి సంబంధిత యజమానులకు అప్పగించారు.స్వాధీనం చేసుకున్న ఫోన్ల మొత్తం విలువ సుమారు నాలుగు లక్షల 50 వేలు పేర్కొ న్నట్లు మొబైల్ ఫోన్లను కెపిహెచ్బి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి యజమానుల కు అందజేశారు.



## పరిశుభ్రతపై అవగాహన సమావేశం

**మాదాపూర్ నీలగిరి వార్త :**

మాదాపూర్ సర్కిల్-50 కార్యాలయంలో డీసీ బాలకృష్ణ, డిఈ రూప దేవి ఆధ్వర్యంలో 100 ఫీట్ రోడ్డు చంద్రనాయక్ తండా వీధి వ్యాపారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తప్పనిసరిగా స్వచ్ ఆటో టిప్పర్‌కే ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఏలు అజారుద్దీన్, సంతోష్, అంకయ్య వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ నగర పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.



## మదీనాగూడ పోచమ్మ గుడి వద్ద కబ్జా పై స్పందించిన హైడ్రా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మదీనాగూడ పోచమ్మ గుడి ఆనుకొని కబ్జా విషయం పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి. ఫిర్యాదుకు స్పందించిన రంగనాథ్ సిఐ బాలగోపాల్ ని ఘటన స్థలానికి పంపి పరిశీలించి చర్య తీసుకోవాలని చెప్పడం జరిగింది సిఐ బాలగోపాల్ పరిశీలించి పని ముందుకు జరగవద్దు అని టౌన్ ప్లానింగ్ టిపిఎస్ రమేష్ కి, ఇంటి యజమాని కృష్ణ కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం మిద్దెల మల్లారెడ్డి దగ్గరుండి చేయడం జరిగింది. పరిశీలన కార్యక్రమానికి సహకరించినందుకు రంగనాథ్ మిద్దెల మల్లారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.



## నూతన సహస్రార్జున మహారాజ్ మందిర్ నిర్మాణ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కి సంబంధించిన ఎస్ ఎస్ కే సమాజ్ పత్కర్ (ఖత్రి ) జగద్గిరిగుట్ట కూకట్పల్లి విభాగం వారు ఈనెల 27వ తారీకున ఉదయం 10 గంటలకు నూతన సహస్రార్జున మహారాజ్ మందిర్ నిర్మాణ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వాన పత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి కి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత కి 126 డివిజన్ నాయకులు శేఖర్ యాదవ్ కి మర్యాదపూర్వకంగా కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు అధ్యక్షులు హనుమంతరావు ప్రధాన కార్యదర్శి మాణిక్ అడ్వైజర్లు ఓం ప్రకాష్ సురేష్ దశరథ్ శంకర్ రంజిత్ నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.





# మన షాద్‌నగర్.. మన బాధ్యత!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మన షాద్‌నగర్ పట్టణం ఎంతో అందంగా మారుతోంది. కొత్త రోడ్లు, ఆధునిక వెలుగులతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ అభివృద్ధిలో మనందరం భాగస్వాములం కావడం సంతోషకరం.కానీ, పట్టణంలోని మెయిన్ రోడ్, పరిగి రోడ్, బస్టాండ్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో చిన్న ఇబ్బంది మనల్ని వేధిస్తోంది. అది.. మనం నడిచే దారి.

**చిన్నపాటి సమస్యలు.. పెద్ద ఇబ్బందులు:**

ఫుట్‌పాత్‌లపై దుకాణాల వస్తువులు ఉండటం వల్ల, పాదచారులు రోడ్డుపైకి వచ్చి నడవాల్సి వస్తోంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు వాహనాల మధ్య నడవాలంటే కొంచెం భయపడుతున్నారు. అడ్డగోలు పార్కింగ్ వల్ల రోడ్లు ఇరుకుగా మారి ట్రాఫిక్ నిలిచిపోతోంది.

**వ్యాపార సోదరులకు ఒక చిన్న విన్నపం:**

షాద్‌నగర్ అభివృద్ధిలో మీ పాత్ర ఎంతో ఉంది. మీ వ్యాపార సామగ్రిని లేదా బోర్డులను ఫుట్‌పాత్‌లకు ఆవల కాకుండా, లోపలే ఉంచుకుంటే నడిచే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇది మన పట్టణాన్ని మరింత క్రమశిక్షణతో కూడిన నగరంగా తీర్చిదిద్దుతుంది.

**అధికారుల సహకారం కోరుతూ..**

మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు అప్పుడప్పుడు పర్యవేక్షిస్తూ, పార్కింగ్ మరియు నడిచే దారులను క్రమబద్ధీకరిస్తే బాగుంటుంది. శాశ్వత పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యకు సున్నితమైన పరిష్కారం లభిస్తుంది.

**ముగింపు:**

రోడ్లపై ప్రతి ఒక్కరూ (ముఖ్యంగా మన పిల్లలు, పెద్దలు) సురక్షితంగా నడవగలగడం.
రండి! మన షాద్‌నగర్‌ను 'పాదచారుల స్నేహపూర్వక' పట్టణంగా మార్చుకుందాం. ౧ నడకకు దారినిద్దాం.. భద్రతను పెంచుదాం!



# నేటి బాలలే రేపటి శాస్త్రవేతలు

## - మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని మాజీ కార్పొరేటర్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్కౌట్స్ , గైడ్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేటర్ సమక్షంలో పరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కూడా తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి పాటుపడేలా కష్టపడాలన్నారు. విద్యావకాశాలు, వసతులు ఎలా ఉన్నా గొప్ప స్థాయికి ఎదగాలన్నారు.అత్యంత పేద కుటుంబంలో పుట్టి చాలా కష్టపడి చదువుకుని రోల్ మోడల్ గా ఎదిగి, ఆ తరువాత దేశానికే రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి , శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య , పి.ఆర్.టి.యు టిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు బలవంత రెడ్డి , ఉదయ్ కుమారి , కరుణ , కేశవరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షల సమయంలో విద్యార్థులకు తోడ్పాటు అందించండి తుపాకుల జనార్ధన్ పిలుపు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నేరేడ్ మెట్ , పరీక్షల సీజన్ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని 140వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు తుపాకుల జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గంలో విద్యార్థులు ఎవరైనా లిఫ్ట్ లేదా డ్రాప్ కోరితే స్థానికులు, వాహనదారులు సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని ఆయన కోరారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతి నిరాకరించే పరిస్థితులు ఉన్నందున సమయపాలన అత్యంత కీలకమని పేర్కొన్నారు.పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ధైర్యం చెప్పడం, సమయానికి కేంద్రాలకు చేరుకునేలా చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు." మన చిన్న సహాయం ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగలదు. పరీక్షల కాలంలో



సేవాభావంతో ముందుకు వచ్చి విద్యార్థులకు తోడ్పాటు అందిద్దాం" అని తుపాకుల జనార్ధన్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి డివిజన్ ప్రజలు విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఆదర్శంగా నిలవాలని కోరారు .

## నాగర్‌కర్నూల్ పసికందు మరణంపై ప్రధాన నిందితులను ప్రభుత్వం కాపాడుతుంది

**- బిజెపి నాయకులు**

**గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు రావుల పృథ్వీ ల ధ్వజం!**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నాగర్‌కర్నూల్ ఘటనలో రెండు నెలల పసికందు మరణం కేవలం కొందరు వ్యక్తులు చేసిన దాడి మాత్రమే కాదు, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు వైఫల్యం అని బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు రావుల పృథ్వీ ల ఆరోపించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మరి మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఈ దాడికి పాల్పడ్డ ప్రధాన నిందితులు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారనే కారణంతోనే ప్రభుత్వం వారిని కాపాడటానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇంత దారుణం జరిగినా, ప్రభుత్వం మౌనంగా ఉండటం నిందితులకు వత్తాసు పలకడమే అని అన్నారు.పోలీసుల పక్షపాత వైఖరి అన్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టడం పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు బాధితులను వేధిస్తున్నారన్నారు.పసిబిడ్డ ప్రాణం పోవడానికి గల బాధితులకు వెంటనే భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి మరియు నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలి.



## గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం

**శేరిలిగంపల్లి నీలగిరి వార్త**

గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర, వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ , వెంకటేష్ లు తెలియజేశారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత ,బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50



యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు తో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించు కోవాలి

## - కాకతీయ హైస్కూల్ చైర్మన్ గుండా హరి నారాయణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, కాలానికి అనుగుణంగా మారుతున్న కోర్సులను నేర్చుకోవాలని కాకతీయ హైస్కూల్ చైర్మన్ గుండా హరి నారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం కాకతీయ హైస్కూల్ నందు జరిగిన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేడు ర్యాంకులకు మార్కులకు పెద్ద పెద్ద కంపెనీలు విలువ ఇవ్వడం లేదని, నైపుణ్యం వారికి ఉన్నవారికి పెద్దపేట వేస్తున్నాయని ఆయన అన్నారు. సర్టిఫికెట్లకు ప్రాధాన్యత లేదని, సృజనాత్మక మేధాశక్తికి కంపెనీలు గుర్తింపునిస్తున్నాయని అన్నారు. కాబట్టి విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ అవసరమైన నైపుణ్యాన్ని సాధించాలని అన్నారు. నేడు చాట్ జి పి టి, ఎఐ లు ప్రపంచాన్ని శాసిస్తున్నాయని, కాని మానవ మేధాశక్తి సాంకేతికత కంటె గొప్పదని ఆయన అన్నారు. నైపుణ్యత కలవారు లేకపోవడం వలన అనేక కంపెనీలు నియామకాలు చేయడం లేదని ఆయన అన్నారు. కాబట్టి అవసరమైన సాంకేతికతను నేర్చుకున్న వారే



ఎదుగుతారని ఆయన అన్నారు. తమ పాఠశాల నుంచి 22వ బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జివి, ప్రిన్సిపాల్ గాలి రమేష్ పాల్గొన్నారు .

# కర్ల రాజేశ్ కుటుంబాన్ని పరామర్శించనున్న కేటీఆర్

**- నేడు కోదాడలో జరిగే కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి.**

**బి.ఆర్.ఎస్. మునగాలమండల అధ్యక్షుడు తొగరు రమేష్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**

మునగాల:భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ఫిబ్రవరి 26నగురువారం కోదాడ పట్టణంలోని కర్ల రాజేష్ కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఇటీవల పోలీసుల లాకప్ డెత్‌లో మృతి చెందిన కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేశ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసి తమ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటూ ఆదుకుంటుందని తెలియజేసేందుకు కేటీఆర్ రానున్నట్లు ఆయన తెలిపారు,కావున మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు మధ్యాహ్నం 2:00 గంటలలోపు కోదాడ మాజీశాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, నివాసానికి (వాసవి హైట్స్,అల్వాలపురం) చేరుకోవాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేటీఆర్అభిమానులకు పిలుపునిచ్చారు.



# రేవంత్ రెడ్డి అండతోటే బహుజనులపై అగ్రకుల దాడులు

## - కుమ్మెర మల్లన్న జాతరలోరెండు నెలల చిన్నారి మృతి పై అంబేద్కర్ విగ్రహం ముందు కండ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన

**మునగాలప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 25**

మునగాల:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతోటి రాష్ట్రంలో దళిత గిరిజన బహుజనులపై అగ్రకుల పెత్తందారుల దాడులు దౌర్జన్యాలు హత్యలు చేస్తున్నారని, నివారించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమయ్యారని తెలంగాణ రజక సంఘం జిల్లా నాయకులు పొనుగోటి రంగా అన్నారు, ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్నజాతరలో రజక కుటుంబంపై అగ్రకుల దాడిలో రెండు నెలల చిన్నారి పాప మృతి చెందడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు తెలంగాణ బీసీ సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు యువకులు దాడి ఘటనలో మరణించిన చిన్నారి పాప చిత్రపటాలని చేతపట్టుకుని, తమ కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఆయన సాధించిన అతిపెద్ద రాజ్యాంగ హక్కులు హరించబడుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు ప్రజాస్వామ్యాని కూని చేస్తూ కులాల పేర కుంపటి పెట్టి దళిత బహుజనులపై తమ పార్టీకి చెందిన అగ్రకుల నాయకుల చేత దాడులు చేయిస్తున్నారని నినదిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొనుగోటి రంగా మాట్లాడుతూ, కుమ్మెర మల్లన్న జాతరలో దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై అగ్రకులా అహంకారంతో రెడ్డి కులానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్యాయంగా ఘర్షణకు దిగి రజక మహిళలపై దాడి చేసి తమ చేతిలో ఉన్న చంటి పాప పై సైతం విచక్షణ కోల్పోయి దాడి చేసి చిన్నారి మరణానికి కారణమయ్యారని, 6 గంటల పాటు రజక కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా అగ్రకుల పెత్తందారులు దాడి చేస్తున్న స్థానిక పోలీసులు నివారించడంలో విఫలమయ్యారు అన్నారు,ఇంత జరుగుతున్న నేటికీ దోషులను గుర్తించి అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు



పరచడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు, ఇప్పటికైనా తక్షణమే ఘటనలో బాధ్యులైన దోషులపై చట్టరీత్యా కఠినమైన కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి శిక్షపడేటట్లు ప్రభుత్వం పని చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, రజక సంఘం ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులని కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, జనసేన మండల నాయకులు పసుపులేటి సందీప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి శివ, ఆంజనేయ శర్మ, రజక సంఘం నాయకులు తంగెళ్ల శివ, తంగేళ్ల బుజ్జిబాబు, తంగేళ్లభరత్, గరిడేపల్లి బుజ్జిబాబు, కే శివ, తంగెళ్లసతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.. సకాలంలో కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**

మునగాల:కోదాడ పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే విద్యార్థులు తమ తమ పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ప్రభుత్వం విధించిన ఐదు నిమిషాల గడువుపై అవగాహన ఉండటంతో విద్యార్థులు గడువు సమయానికి ముందే కేంద్రాల వద్దకు చేరుకుని వేచి చూశారు. హాల్ టికెట్లను సరిచూసుకుని, నిబంధనల ప్రకారం పరీక్ష గదుల్లోకి ప్రవేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.




# నర్సింహులగూడెం గ్రామంలో మహిళ శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేసిన గ్రామసర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**

మునగాల:మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో బుధవారం పొదుపు సంఘంభవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఆమె అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని సూర్యాపేట జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలో నాయకులు ప్రజలు పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతి రాజు ఏఈ వసంత, మరియు ఉపసర్పంచ్ మొగిలి చర్ల సీతారాములు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచి కొండారెడ్డి, ఈ.వో. ఏ. లు, పొదుపు సంఘం అధ్యక్షురాలు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 8 వ, వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన గాంధీ నగర్ కాలనీవాసులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కేతావత్ అజయ్ చంద్ర ను గాంధీనగర్ వినాయక మండపం వాసులు బుధవారం ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం వేణుగోపాల చారి, దామెర ధనమ్మ జగన్ ,గందె శ్రీను శ్రీనివాస చారి చిలుకూరి నాగార్జున, ముశిని అంజన్ వాకనావత్ కార్తీక్, తదితరులు ఉన్నారు.



# కలకోవ గ్రామంలో మహిళ శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేసిన గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**

మునగాల:మండలపరిధిలోని కలకోవగ్రామంలో బుధవారం పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ.. భవనం నిర్మాణం పూర్తయితే మహిళాసంఘాలకార్యకలాపాలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందనిఅన్నారు.రానున్న రోజుల్లో గ్రామాన్ని, అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు గ్రామంలో నాయకులు ప్రజలుపార్టీలకు అతీతంగా సహాయసహకారాలు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో,పంచాయతిరాజ్ ఏ.ఈ.వసంత,గ్రామపంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రంగౌడ్, 5వవార్డు మెంబర్ సిద్దుల వీరయ్య, మాజీ సర్పంచి చిత్రా శ్రీనివాస్, ఈ.వో.ఏ.లు కుంభజడ పద్మ, పనస లక్ష్మయ్య, పొదుపు సంఘుంబంధం అధ్యక్షురాలు పనస లక్ష్మి, పనస శంకర్, గ్రామపెద్దలు కాసాని ముత్తయ్య, పనస అంజయ్య, ముదిగొండ శ్రీనివాస్, సంఘుబంధం1 సభ్యురాలు పాతకోట్ల సరిత, సోమపంగుసునీత,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాధపురం పాఠశాలలో (ఎఫ్. ఎల్.ఎన్) విద్యార్థుల తెలుగు సామర్థ్య పరీక్ష.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**

మునగాల: మండలపరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నాడు రెండో తరగతి విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పునాది అక్షరాస్యత మరియు సంఖ్యాక శాస్త్రం లో భాగంగా తెలుగు సామర్థ్య పరీక్షలు నిర్వహించినారు విద్యార్థుల్లో దాగివున్న తెలుగు ఇంగ్లీషు గణితం సామర్థ్యాలను పరీక్షించేందుకు ఈకార్యక్రమం చేపట్టారు,కార్యక్రమంలో భాగంగా మండల సర్వేయర్ డైట్ విద్యార్థి రాహుల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు, డి విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి భవిష్యత్తు పుస్తక నిర్మాణానికి ఈపరీక్షలు ఎంతో దూదపడతాయని తెలిపారు.




# కుమ్మెర ఘటన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 25**



మునగాల:నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లికార్జునస్వామి దర్శనంలో భాగంగా జరిగిన అమానుషమైన సంఘటన జరిగిందని, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, బీసీ అన్నారు,ఈఘటనలో చిన్న పాప చనిపోవడం బాధాకరమని ఆ కుటుంబాన్ని గుడిలోనికి రానికపోవడం బాధాకరమని సమాజంలో అన్ని వర్గాలవారు కలిసిమెలిసి ఉండాలీ కానీ ఇలాంటి అంటరానితనాన్ని ప్రదర్శించ కూడదని అన్నారు, ఈఘటనలో బాధ్యులైనవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్య త్తులో ఇలాంటి సంఘటన జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని అన్నారు.

# నాగర్ కర్నూల్ జరిగిన కులవ్యక్షత పై విచారణ జరిపించాలి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



నాగర్ కర్నూల్ ఘటనలో కుల వివక్ష ఆరోపణలపై విచారణ చేయాలని పాశం అనూప్ కుమార్ ఆరోపించారు దేవాలయంలో పసికందు మరణించిన ఘటనపై మరింత ఆందోళనకరమైన సమాచారం వెలుగులోకి వస్తోంది. ఘటనలో కుల వివక్ష జరిగింది . ఆరోపణలు నిజమైతే, ఇది కేవలం నిర్లక్ష్యం కాదు రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన అమానుష చర్యగా పరిగణించాలి.బాధిత కుటుంబం సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందినదని సమాచారం అందుతోంది. దేవాలయ ప్రాంగణంలో వారికి తగిన సహాయం అందించలేదని, అత్యవసర పరిస్థితిలో ఆలస్యం జరిగిందని కొన్ని వర్గాలు తెలియవస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వ సూత్రాలు ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించాయి. కులం ఆధారంగా ఎలాంటి వివక్ష ఐన కూడా చట్ట విరుద్ధం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 17 ప్రకారం సమానత్వ హక్కు, వివక్ష నిషేధం, అట్టడుగు వర్గాల రక్షణ స్పష్టంగా పేర్కొనబడ్డాయి.

# అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన కార్పొరేటర్ స్వప్న

గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషణ దినోత్సవం పాల్గొన్న కార్పొరేటర్ స్వప్న

**భద్రాద్రి కొత్తగూడెం జిలా నీలగిరి వార్త 25.**

కొత్తగూడెం కొత్తగూడెం అర్బన్ రామవరం 19 డివిజన్ లో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే సందర్భంగా చిట్టీ రామవరం 2 అంగన్వాడి సెంటర్ లో ఫస్ట్ డోస్ హ్యూమనైజేషన్ జరిగింది.రెండు అంగన్వాడీ సెంటర్స్ ని పార్వతి సూపెర్వైషర్ విజిట్ చైయటం జరిగింది. ఈ సందర్భంగా 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతావత్ స్వప్న ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గర్భిణి బాలింతలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కొత్తగూడెం మొట్టమొదటి కార్పొరేషన్ లో 19 డివిజన్ మొట్టమొదటి కార్పోరేట్ స్వప్న కి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్స్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి,రాధికా తులసి,రజిత, రమాదేవి, బస్తీ దవాఖాన గవర్నమెంట్ అజయ్ డాక్టర్, గవర్నమెంట్ స్కూల్ హెచ్ఎం ప్రిస్కిల్లా మేడం, కిషన్ సార్, హెల్త్ డిపార్ట్మెంట్ 14 నెంబర్ రామవరం హాస్పిటల్స్ సి ఓ.శ్రీనివాస్ కవిత నర్స్, ఆశ భవాని, గ్రామ పెద్దలు గోబ్రియ నాయక్, మూడు రమేష్,బోడ కృష్ణ, రాజకుమార్,, హరి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి

## శ్రీ ఎం. రాజేందర్

**చిట్యాల, ఫిబ్రవరి 25 నీలగిరి వార్త**

విద్యార్థులు శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని అలవర్చుకొని ఆధునిక ప్రపంచానికి తగిన విధంగా తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. రాజేందర్ గారు పిలుపునిచ్చారు.శ్రీహరికోట విజ్ఞాన విహారయాత్రకు బస్సు ప్రారంభం చిట్యాల మండలం జూకల్ ఉన్నత పాఠశాల నుండి భారత అంతరిక్ష పరిశోధన రాకెట్ ప్రయోగ కేంద్రం లిలిఇస్రో“లిలికు వెళ్లే విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు.శాస్త్రవేత్తలతో చర్చలు విజ్ఞానానికి దోహదం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఇస్రో శాస్త్రవేత్తలతో నేరుగా చర్చలు జరిపి శాస్త్రసాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడమే కాకుండా శాస్త్రీయ దృక్పథాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ పింగిలి విజయపాల్ రెడ్డి గారు, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి శ్రీ సామల రమేష్ గారు, గ్రామ సర్పంచ్ ఎలగొండ సంధ్య గారు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొప్పుల కావ్య గారు, ఉప సర్పంచ్ శ్రీ మహమ్మద్ అమీర్ సోహెల్ గారు, వార్డు సభ్యులు ఎలగొండ తిరుపతి గారు, శ్రీమతి నూనెటి సుమలత గారు, శ్రీమతి దేవునూరు పరమేశ్వరి గారు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సహకారం అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణ ఉపాధ్యాయులు శ్రీమతి రాధికారాణి, శ్రీమతి మమత, శ్రీ రంజిత్ కుమార్, శ్రీమతి స్వరూప, శ్రీమతి రూప శ్రీ, శ్రీ రవీందర్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు .




# భూదాన భూముల నిర్వాసితులకు ఇల్లు నిర్మించివ్వాలి

- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని
- ఇండ్ల కూల్చివేతకు గురైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 25:**

స్థానిక కొత్త కలెక్టర్ ఆఫీస్ పక్కన ప్రభుత్వ భూదాన భూముల్లో గత 13 సంవత్సరాల నుండి ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు భూములను పక్కా చేయాల్సింది పోయి సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తో దాడి చేసి బుల్డోడుతో ఇల్లు నేలమట్టం చేయడం సరైంది కాదని, అదే ప్రభుత్వ భూమిలో పాప్కా గృహాలు నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పించి వారికి ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాచర్ల భారతీయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భూదాన ఉద్యమం సందర్భంగా వెలుగుమట్ల ప్రాంతంలో 140 7:48 49 సర్వే నెంబరులో భూదాన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అట్టి ప్రభుత్వ భూమిలో నిరుపేదలైన ప్రజలు 2013లో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. చుట్టుపక్కల చిన్నచిన్న పనులకు పోతూ బ్రతుకుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఆధారం లేని వారు కనుక ప్రభుత్వమే పక్కా పట్టాలి ఇచ్చి ఐదు లక్షల రూపాయలతో గృహాలు నిర్మించి చేయాల్సింది పోయి వారి ఇండ్లను కూల్చి నిర్వాసితుల మార్చడం సరైనది కాదని ఆయన అన్నారు. ఒకవైపున ప్రభుత్వం నిరుపేదలు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఉచిత హామీలు ఇస్తూ మరొకవైపు ఆధారం లేక ఇండ్లు వేసుకున్న వాళ్ళని అత్యంత క్రూరంగా కూల్చివేయటం సరైనది కాదు అని అన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తుల పోద్బలంతో ఇది చేయటం



పేదలకు అన్యాయం చేయటం అని ఆయన అన్నారు. కూల్చివేసిన స్థలాల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ వేల ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలు ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం, 70 గజాల స్థలం ఇల్లు కట్టుకున్న పేదలపై నిర్బంధాన్ని విధించడం సరైంది కాదు అన్నారు. కూల్చివేసిన ఇళ్లకు వెంటనే నష్టపరియాలు ఇవ్వాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాసితులు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు అన్నీ కూడా సక్రమంగా ఇవ్వాలని, వస్తువులకి అన్నింటికీ కూడా నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఈ భూదాన భూముల నిర్వాసితులకు సిపిఎం పార్టీ వారి పోరాటానికి అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆయన సందర్భంగా అన్నారు. పేదల పట్ల ప్రభుత్వాలు తీసుకున్న వైఖరిపై ఆయన మండిపడ్డారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్యాణ వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్, భూక్య వీరభద్రం, అంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, మడుపల్లి గోపాలరావు, పెరుగు సత్యనారాయణ ఇతర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగం నీలగిరి వార్త**




మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్



అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు (×జజ) ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతన రిసెప్షన్, గ్రీవెన్స్ సెల్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ వేదికగా గ్రీవెన్స్ సెల్

ట్రాఫిక్ సేవలన్నీ ఒకే చోట పొందేలా ఏర్పాటు

**కరీంనగర్, నీలగిరి వార్త ఫిబ్రవరి 25:**

ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ మరియు గ్రీవెన్స్ సెల్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సామాన్య ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ఈ గ్రీవెన్స్ సెల్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సెల్ ద్వారా లభించే సేవలు:ఫిర్యాదుల స్వీకరణ: ట్రాఫిక్ ఉల్లంఘనలు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులపై ప్రజలు ఇక్కడ నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.సలహాలు & సూచనలు: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలు తమ విలువైన సలహాలను, సూచనలను అందించవచ్చు.సత్వర పరిష్కారం: బాధితుల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును రికార్డ్ చేసి, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ సేవలు: చలాన్ల వివరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన వంటి అన్ని రకాల ట్రాఫిక్ సంబంధిత సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ గ్రీవెన్స్ సెల్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీంరావు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్ ఇతర పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.






# పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు - ఎమ్మెల్యే జిఎంఆర్

## ఒక కోటి 30 లక్షల రూపాయలతో చెరువు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అమీన్పూర్ / నీలగిరి వార్త**

బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.







# (NMMS)2025 ఫలితాల్లో అరెగూడెం విద్యార్థుల ప్రభంజనం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం జాతీయ స్థాయి విద్యా ఉపకార వేతన పరీక్ష (చీవీమీ - 2025) ఫలితాల్లో అరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాఘా) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు చిలకల స్వర్ణ, బోయినపల్లి వెనీల ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థినులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేసే వరకు నాలుగు సంవత్సరాల పాటు నెలకు ₹1,000 చొప్పున (సంవత్సరానికి ₹12,000) ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందిస్తుంది. తద్వారా ఒక్కొక్కరికి మొత్తం ₹48,000 లబ్ధి చేకూరుతుంది. పేదరికంలో ఉన్నా పట్టుదలతో చదివి, జాతీయ స్థాయి మెరిట్ జాబితాలో నిలవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి (వీజూా) చలపతిరావు పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎనుమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# శివనగర్ లో ఘనంగా శ్రీ శివపార్వతుల శాంతి కళ్యాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ 34 డివిజన్ శివనగర్లో కన్నుల పండుగగా శ్రీ శివపార్వతుల శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం వేద బ్రాహ్మణులు ధనుష్ శర్మ, అభిషేక్ శర్మ, ముక్కు కృష్ణ శర్మ మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. డివిజన్ నుండి భారీగా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం స్వీకరించి పునీతులయ్యారు. కళ్యాణమనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో భవన సమితి అధ్యక్షుడు వడ్నాల మల్లయ్య, కన్వీనర్ వడ్నాల సదానందం , ప్రధాన కార్యదర్శి బూదారపు భాస్కర్, కోశాధికారి పాశికంటి రవికుమార్, పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, శామంతుల బిక్షపతి, పాశి కంటి రాజేశ్వరరావు ఊరుగొండ సారంగపాణి తౌటం మధు, బైరి శ్యాంసుందర్, కూచన రాజేశ్వరరావు రాపెల్లి చంద్రమౌళి, చిదురాల రాజలింగం, వైట్లకుమారస్వామి, దాసి సురేందర్, పిట్ట భాస్కర్ మిట్టపల్లి కోటేశ్వర్, బత్తుల సత్యం, కోడం సుధాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ దశరథం, డాక్టర్ ఎస్ రవీందర్ మంచాల





కృష్ణమూర్తి,,శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్ , బత్తుల నవీన్ , బైరి వేణు,కస్తూరి శ్రీనివాస్, రాగుల శ్యాంసుందర్, పులిపాటి భాస్కర్, , ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ధ్యేయం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం ఆత్మకూరు మండలం పెద్దాపురం, గూడెప్పాడ్, మల్కపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కాపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక



వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫల కాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# అరుదైన గౌరవశీ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కి

**- అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత.- ఇండియాసౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన.**

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారికి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియాసౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని గౌరవనీయ లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ (కాన్ఫరెన్స్ అండ్ ప్రోటోకాల్ బ్రాంచ్) అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు మాట్లాడుతూ, ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్‌సభ స్పీకర్ గారికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ నామినేషన్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని, అంతర్జాతీయ పార్లమెంటరీ వేదికపై తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ఎంపీ



అభిప్రాయపడ్డారు.

# ఆధునిక గ్లోబల్ వ్యాపార నిర్వహణలో సమకాలీన సమస్యలు

## - ప్రొ: ప్రతాప్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న 21వ శతాబ్దంలో గ్లోబల్ వ్యాపార నిర్వహణ విధానాలు గణనీయమైన మార్పులకు లోనవుతున్నాయి. 1990 తర్వాత ఆర్థిక స్వేచ్ఛీకరణ వేగం పెరగడం, 2000 తర్వాత డిజిటల్ విప్లవం విస్తరించడం, 2020 సమయంలో మహమ్మారి ప్రభావం తీవ్రతరమవడం వంటి పరిణామాలు ప్రపంచ వ్యాపార వ్యవస్థను కొత్త దిశలో నడిపించాయి. ఈ నేపథ్యంలో గ్లోబల్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో అనేక సమకాలీన సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యవస్థ మొత్తం వ్యాపార రంగంతో అనుసంధానమై ఉందని, అంతర్జాతీయ వాణిజ్య విధానాలు దేశాల ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. సరఫరా శృంఖల విఘాతం, జియో-పొలిటికల్ ఉద్రిక్తతలు, కరెన్సీ మార్పిడి అస్థిరత, సాంకేతిక ఆధారిత పోటీ వంటి అంశాలు సంస్థల ముందున్న ప్రధాన సవాళ్లని ఆయన అభిప్రాయ పడ్డారు. 21వ శతాబ్దంలో మానవ అభివృద్ధి ప్రపంచీకరణ నేపథ్యంలోనే కొనసాగుతుందని చెప్పారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యాల పెంపు కీలకమని, విశ్వవిద్యాలయాలు పరిశోధనా ధారిత బోధనపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ ప్రొఫెసర్



ఆనంద్ పవర్ మాట్లాడుతూ మార్కెట్ విస్తరణలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యాపార విస్తరణ ప్రధానంగా ఆన్‌లైన్ వేదికల ద్వారానే సాగుతోందని, డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలు సంస్థల విజయానికి దారితీస్తున్నాయని వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మారిన కాల పరిస్థితుల్లో వ్యాపార కార్యకలాపాలు డిజిటల్ వేదికలపై విస్తరించాయని తెలిపారు. విద్యార్థులు సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకోవడం ద్వారా గ్లోబల్ మార్కెట్ అవసరాలకు తగిన విధంగా సిద్ధమవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేయూ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ రాజేందర్, కామర్స్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నరసింహ చారి, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ ప్రసంగించారు. విభాగ అధ్యాపకులు పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇవ్వాలి: పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మరియు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని నేలకొండపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఆఫీసులో వినతిపత్రం ఇవ్వడం జరిగింగింది. ముఖ్య అతిథిగా బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా ఇండ్ల స్థలాలు మరియు డబుల్ బెడ్రూం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, పేదల పక్షాన రాజీలేని పోరాటాలకు భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ సిద్దంగా ఉందనీ అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబొయిన గోవిందరావు, బాజా రామకృష్ణ,సీనియర్ నాయకులు భువనాసి దుర్గారావు,నాయకులు షేక్ షర్ఫుద్దీన్,సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష వర్ధన్ , కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి,జేల్లా సురేష్,పుట్టా సత్యనారాయణ,బ్రహ్మవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఏదులాపురం వైస్ చైర్మన్ ను సత్కరించిన గ్రానైట్ వర్కర్స్ యూనియన్

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 25:**

నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ను ఖమ్మం గ్రానైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గ్రానైట్ వర్కర్స్ యూనియన్ బుధవారం నవీన్ స్వగృహానికి వెళ్లి బొకే ఇచ్చి శాలువాతో వారు సత్కరించారు. ఈ సందర్భంగా గ్రానైట్ పరిశ్రమలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రానైట్ వర్కర్స్ కు ఏ విధమైన సమస్య వచ్చినప్పటికీ తాను అండగా నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్ యూనియన్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాషా, గిరి, భద్రం సెక్రటరీ జానీ, కోశాధికారి రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ నరసింహారావు, ఈసీ మెంబర్ వద్లకొండ శీను తదితరులు పాల్గొన్నారు.




# మిర్చి రైతు సోదరులకు విజ్ఞప్తి

**- వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో.**

**- మిర్చి తీసుకొచ్చే రైతులకు ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు అందుబాటులోకి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇందుమూలముగా సమస్త మిర్చి రైతు సోదరులకు తెలియజేయునది ఏనునగా, వ్యవసాయ మర్కెట్ కమిటి వరంగల్ నకు మీరు విక్రయం తీసుకవచ్చే మిర్చి బస్తాలు ఆకాల వర్షమల చేత తడవకుండా రైతులు ఇబ్బంది లేకుండా సూర్కెట్ నందు మొత్తం షెడ్లు 46 షెడ్లు కలవు. వాటిలో సుమారుగా 50,000 నుండి 80,000 బస్తాల వరకు నిలువ క్రయవిక్రయాలు జరుగుటకు అవకాశం కలదు. మార్కెట్ నందు గల టార్పలిన్లుతో సుమారు 10,000 బస్తాల వరకు తడవకుండా రైతులు కప్పుకొనుటకు అందుబాటులో ఉంచనైనది. కావున క్రయవిక్రయలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తమ సరుకులను అమ్మకోవచ్చునని తెలియజేయనైనది.మార్కెట్ నందు రైతుల కొరకు మెరుగైన మౌళిక వసతులు అనగా, ప్రతి యార్డుల యందు చల్లని త్రాగు నీరు, రైతు విశ్రాంతి భవనము, కాంటీన్లు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్, మరుగుదొడ్లతో పాటు 1,00,000 బస్తాల వరకు కొనుగోలు చేయగల వ్యాపారస్తులు అందుబాటులో ఉండడంతోపాటు రైతుల యొక్క సరుకులకు నిరంతరం అధికారులు సెక్యూరిటీ గార్డ్స్ లతో పర్యవేక్షణ కలదు.కావున పై విషయములను మిర్చి రైతు సోదరులు గమనించి తమ మిర్చి పంటను మార్కెట్నుకు తరలించినచో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రయవియాలు సజావుగా జరుగును, ఆకాల వర్షములు వచ్చిన కూడా రైతుల యొక్క మిర్చి బస్తాలు తడవకుండా ఇబ్బంది లేకుండా క్రమవిక్రయాలు సజావుగా జరుగుటకు అవకాశం కలదు. ఈ విషయాన్ని మిర్చి రైతు సోదరులు గమనించగలరని మార్కెట్ అధికారులు తెలియజేశారు. రైతుల సౌకర్యార్థం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.జి. గంగాధర్ పర్యవేక్షకులు సెల్ నెం. 9908341270 (రాత్రి వేళలో) టి. సాగర్ పర్యవేక్షకులు సెల్ నెం. 9393993590 (ఉదయం వేళలో)



తెలంగాణ ప్రభుత్వం

జిల్లా మార్కెటింగ్ అధికారి కార్యాలయము :: వరంగల్

ప్రచురణార్థం

మిర్చి రైతు సోదరులకు విజ్ఞప్తి

తేది.25.02.2026.

ఇందుమూలముగా సమస్త మిర్చి రైతు సోదరులకు తెలియజేయునది ఏనునగా, వ్యవసాయ మార్కెట్ కమిటి వరంగల్ నకు మీరు విక్రయం తీసుకవచ్చే మిర్చి బస్తాలు ఆకాల వర్షమల చేత తడవకుండా మరియు రైతులు ఇబ్బంది లేకుండా సూర్కెట్ నందు మొత్తం షెడ్లు 46 షెడ్లు కలవు. ఇట్టి వాటిలో సుమారుగా 50,000 నుండి 80,000 బస్తాల వరకు నిలువ మరియు క్రయవిక్రయాలు జరుగుటకు అవకాశం కలదు. మార్కెట్ నందు గల టార్పలిన్లుతో సుమారు 10,000 బస్తాల వరకు తడవకుండా రైతులు కప్పుకొనుటకు అందుబాటులో ఉంచనైనది. కావున క్రయవిక్రయలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తమ సరుకులను అమ్మకోవచ్చునని తెలియజేయనైనది.

మార్కెట్ నందు రైతుల కొరకు మెరుగైన మౌళిక వసతులు అనగా, ప్రతి యార్డుల యందు చల్లని త్రాగు నీరు, రైతు విశ్రాంతి భవనము, కాంటీన్లు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్, మరుగుదొడ్లతో పాటు 1,00,000 బస్తాల వరకు కొనుగోలు చేయగల వ్యాపారస్తులు అందుబాటులో ఉండడంతోపాటు మరియు రైతుల యొక్క సరుకులకు నిరంతరం అధికారులు మరియు సెక్యూరిటీ గార్డ్స్ లతో పర్యవేక్షణ కలదు.

కావున పై విషయములను మిర్చి రైతు సోదరులు గమనించి తమ మిర్చి పంటను మార్కెట్నుకు తరలించినచో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రయవియాలు సజావుగా జరుగును, ఆకాల వర్షములు వచ్చిన కూడా రైతుల యొక్క మిర్చి బస్తాలు తడవకుండా మరియు ఇబ్బంది లేకుండా క్రమవిక్రయాలు సజావుగా జరుగుటకు అవకాశం కలదు. ఇట్టి విషయాన్ని మిర్చి రైతు సోదరులు గమనించగలరని కోరనైనది.

గమనిక: రైతుల సౌకర్యార్థం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

శ్రీ జి. గంగాధర్ పర్యవేక్షకులు సెల్ నెం. 9908341270 (రాత్రి వేళలో)

శ్రీ టి. సాగర్ పర్యవేక్షకులు సెల్ నెం. 9393993590 ( ఉదయం వేళలో)

జిల్లా మార్కెటింగ్ అధికారి,

వరంగల్.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు చట్టబద్ధం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ
- భూదాన్ భూములపై ప్రకటన విడుదల చేసిన కలెక్టర్

**ఖమ్మం , ఫిబ్రవరి 25:**

వెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 24 న నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# నేడు గొల్లగూడెం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 25:**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని ఇదారా తాలిముల్ ఇస్లాం ట్రస్ట్ లో తొమ్మిది రోజులపాటు జరిగిన ప్రత్యేక తరావిహ్ నమాజులో ఖురాన్ పఠణం పూర్తయిన సందర్భంగా గురువారం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక జరుగుతుందని నిర్వాహకులు ముఫ్తి అబ్దుల్ రవుఫ్ ఖాన్ ఖాస్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకను పురస్కరించుకుని గురువారం సాయంత్రం మదర్సా ప్రాంగణంలో ఇఫ్తార్ విందు కూడా జరుగుతుందని, ఈ విందుకు ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులతో పాటు హాజరుకావాలని ఆయన కోరారు. విందు అనంతరం ఖత్మే ఖురాన్ వేడుక, తదుపరి ప్రత్యేక దువా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఖత్మే ఖురాన్ వేడుకను జయప్రదం చేయాలని ముఫ్తి అబ్దుల్ రవూఫ్ ఖాన్ కోరారు.

# మహిళా సమైక్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామంలో మహిళా సమైక్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు మహిళా సమైక్య భవనం కీలక వేదికగా నిలుస్తుందన్నారు.మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్‌లు,ఆర్టీసీ బస్సులు,సోలార్ ప్లాంట్లు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు.



# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా

- బుధవారం అగ్ని ప్రతిష్ట ద్వజహారణం పూర్ణ హారతి
శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామి వారిచే మంగళ శాసనశీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం సుప్రభాత అనంతరం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, పూర్ణాహుతి తీర్థ అన్న ప్రసాద గోష్ఠి నిర్వహించారు. సాయంత్రం 4-00 నుంచి 6-00 గంటల వరకు నారాయణీయం సామూహిక పారాయణం శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామి వారిచే మన ఆలయం లోని శ్రీమద్ భగవద్గీత పోటీలలో సువర్ణ పథకం సాధించిన వారి జీయర్ స్వామి వారిచే మంగళా శాసనం లు ఇచ్చారు. తర్వాత స్వామి వారు శేష వాహనం లో నగరం లోని వీధులలో విహరించారు. దేవతాహ్వానం అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి తో నేటి ఉత్సవాలలో అశేష భక్తజనం ఆలయం లోని సేవా సమితుల సభ్యులు పాల్గొన్నారు.





# బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.
- బాల్య వివాహాలపై అవగాహన కై ప్రచార రథం ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీవో మరియు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అడిషనల్ డి సి పి రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్,షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లాల కో -ఆర్డినేటర్ శిరీష, జ్యానేశ్వరి, జమున, ప్రశాంతి, కల్పన, గాయత్రి, చామంతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నియంత్రణకు రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత

- రోడ్డు భద్రతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 25:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, స్పష్టమైన మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ లోని వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులను పరిశీలించారు.
అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్‌ను శాస్త్రీయంగా గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, పాదచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై “గో స్లో” వైట్ పేయింట్ వేయడం, స్కూల్ జోన్‌ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ (ఐఆర్ఏడి) డేటాను సమీక్షించి, ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా



అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు, నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, నూతన పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైనది అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోక పోవడం, యువత స్పీడ్‌పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం తో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్, ఎదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాలు సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- బాలసముద్రం లోని ట్రాన్ఫర్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు.బుధవారం హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహించి వాహన మరమత్తుల తీరు తో పాటు తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ కు చేరే స్వచ్ఛ ఆటో లు వాహనాలు తడి పొడి చెత్తను వేరు గా తీసుకు వస్తున్నాయా? అని అడిగి తెలుసుకొని ఎన్ని వాహనాలు మరమ్మత్తులు చేపట్టుటకు షెడ్ లో ఉన్నాయన్న కమిషనర్ కాంపాక్టర్ ల స్థితిగతులను ఈ ఈ ను అడిగి తెలుసుకున్నారు.తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని ఆయా చెత్త సేకరణ వాహనాలు ఏ ప్రాంతాల్లో సేకరణ జరుపుతున్నాయని, ఏ సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుతున్నాయని, చెత్త తరలింపు ట్రాక్టర్లు జే సి బి ల తో పాటు వివిధ శానిటేషన్ వాహనాల కదలికల గురించి ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మాధవి లత మహేందర్ డి ఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. పొడి చెత్త ను



వేరుగా సేకరించాలని ఆయా చెత్త సేకరణ వాహనాలు ఏ ప్రాంతాల్లో సేకరణ జరుపుతున్నాయని, ఏ సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుతున్నాయని, చెత్త తరలింపు ట్రాక్టర్లు జే సి బి ల తో పాటు వివిధ శానిటేషన్ వాహనాల కదలికల గురించి ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మాధవి లత మహేందర్ డి ఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవివి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు

- నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్షిప్ అర్హత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్థానిక ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులైన అశ్విత్, సహస్ర మరియు లిఖిత లు ఈ రోజు విడుదలైన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్షల్లో విజయం సాధించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ. 12,000/-ల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ. 48,000/- ల ఆర్థిక సహాయాన్ని పొందుతారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏవివి విద్యా సంస్థల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్,పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి విద్యా సలహాదారులు వాసుదేవులు విద్యార్థులు ఈ అద్భుత విజయం సాధించినందున వారికి పుష్పగుచ్ఛములు అందించి వారికి అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా చందా శ్రీకాంత్, డా. భుజేందర్ రెడ్డి, వాసుదేవులు మాట్లాడుతూ ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను పొంది జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. పాఠశాలలోని మిగతా విద్యార్థులు కూడా ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని పలు రంగాలలో కృషిచేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష యొక్క స్టడీ మెటీరియల్ను అందించిన సిరి చిట్ ఫండ్ యజమాని శ్రీ ఎల్లంకి రాజయ్య కి




ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు ఈ అద్భుత విజయం సాధించడంలో విశేష కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, విద్యా సలహాదారులు, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, మహేంద్ర నాథ్, నరసింహారెడ్డి, శైలజ, అనూష, పిఈటి రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి, విజేత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఘటనపై గోదావరిఖనిలో కొవ్వొత్తులతో నిరసన






- రజక చిన్నారి మృతికి నివాళి.
- నిందితులకు కఠిన శిక్షల డిమాండ్.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 25 :**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భావోద్వేగభరితమైన కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో రజక కుటుంబంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, చిన్నారి మృతికి సంఘ సభ్యులు, స్థానికులు నివాళులు అర్పించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు.

**"ఇది అమానుష ఘటనడ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది"**

నిరసన కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్లో జరిగిన దాడి అమానుష చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సమాజం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలి**

బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు. వారు కొవ్వొత్తులు వెలిగించి మృత చిన్నారికి నివాళులు అర్పిస్తూ, న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వెనుకబడిన తరగతి బాలుర కళాశాల వసతి గృహం లో విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణ తరగతులు





- వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ జిల్లా అధికారి సౌజన్య ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి సౌజన్య అధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నా బీసీ హాస్టల్ విద్యార్థిలి, విద్యార్థులకు పరీక్షకు సంబంధించి సబ్జెక్టు వారి నిపుణలతో పరీక్ష విధానం మరియు పరిక్షలో. ఏలాంటి బత్తిడి లేకుండా రిధిక్ మార్కులు సాధించటానికి పలు సూచనలు మరియు మనో విజ్ఞాన అధ్యాపకులచే ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి సౌజన్య సూపర్డెంట్ రేవంత్ ఆధ్యాపకులు మరియు హాస్టల్ వెల్ఫేరే అఫీసర్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అద్యాపకులు సూచనలు పాటిస్తు ఏలాంటి బత్తిడి లేకుండా పరీక్షలకు హాజిత్రి జిల్లాలో ఆ బీసీ హాస్టల్ విద్యారులు, విద్యార్థినులు అత్యదిక మార్కులు సాధించాలని జిల్లా అధికారి సౌజన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్నిని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొడం లక్ష్మి నారాయణ జ్యోతి రాజశేఖర్ నరేశ్ కళ్యాణి మరియు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో కలిసి సమీక్ష.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల హామీలు అమలుకు సబ్ కమిటీ ఏర్పాటు హర్షనీయం

- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ కారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం టియుఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రశీ ఏర్పడే వరకు కంకణ బద్ధులై పని చేసిన తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని నిజామాబాదులో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రివర్యులు శ్రీ జి.వివేక వెంకటస్వామి డి శ్రీధర్ బాబు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మన ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగినది. దీనికి సానుకూలంగా స్పందించారని ఈ నెలలోనే ఉద్యమ కారులను గుర్తించడానికి సబ్ కమిటీ వేస్తారని ప్రకటన చేయడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉద్యమకారుల,కళాకారుల పక్షాన ధన్యవాదములు కృతజ్ఞతలు. తెలియజేస్తూఉద్యమ సమయంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కృషి అలాగే కవులు,కళాకారుల కృషి అభినందనీయమని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల క్రితం డాక్టర్ చీమ శ్రీనివాసరావు నేతృత్వంలో ఉద్యమకారుల, కళాకారుల ఫోరంను ఏర్పాటు చేసి ఉద్యమకారులకు కళాకారులకు ఏకం చేసిన ఘనత డాక్టర్ చీమ శ్రీనివాసరావు కే దక్కిందని అన్నారు. ఉద్యమకారుల అంశాన్ని ఆరు గ్యారెంటీలలో పొందుపరిచే విధంగా ఉద్యమకారులు ఉద్యమ కారుల ఫోరం, ఉద్యమకారుల పోరాటాలు త్యాగాలు కళాకారుల ఆటపాటల ధూంధాం కార్యక్రమాలు మరువలేనివని చరిత్రలో ఎప్పుడు లిఖించబడి ఉంటాయని అన్నారు. తేదీ మార్చి 01ఆదివారం రోజున చలో కరీంనగర్ కు ఉద్యమకారులు కళాకారులు అందరు విచ్చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు వెన్నమల్ల వెంకటేష్ ఉద్యమకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య నేరెళ్ల తిరుమల్ గౌడ్ కళా సంస్థల అధ్యక్షులు సవనపల్లి శ్రీనివాస్ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు వరాల దేవయ్య నృత్య కళానికేతన్ అధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు గంగా శ్రీకాంత్ మానువాడ లక్ష్మీనారాయణ తదితర కళాకారులు పాల్గొన్నారు









# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి సారె సమర్పించిన యాదగిరిగుట్ట ఆర్యవైశ్య నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ మంగళవారపు ప్రత్యేక పూజ సందర్భంగా యాదగిరిగుట్టకు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు సతి సమేతంగా విచ్చేసి అమ్మవారికి సారే చీర సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు శతాబ్దాలకు పైగా నిత్య దీపారాధన తో పాటు క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం కైలాసపురం కాచారం శ్రీ వాసవి బసవలింగేశ్వర రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్న అన్నప్రసాద వితరణ మరియు అమ్మవారి ఆశీస్సులు అందే ప్రయత్నం చేస్తున్న దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు అభినందనీయులు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సతీమణి శ్రీమతి విజయలక్ష్మి, లెన్కలపల్లి శ్రీనివాస్ లావణ్య, ఎలకంటి మోహన్ స్వప్న, రంగా సత్యనారాయణ రేఖ, మురారి శెట్టి హరిబాబు విజయ, నంగునూరు భాను సౌజన్య, రంగా శేఖర్ లావణ్య, పోకల కృష్ణ విశాల, గందె శ్రీనివాస్ సంతోషి దంపతులు మరియు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.







# శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయంలో

- శ్రీ మరకత వారాహి మాత, శ్రీ మరకత సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహ ప్రతిష్ట.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని దయానంద్ కాలనీ పాత గ్రేయిన్ మార్కెట్ ప్రాంత శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయ ఆవరణలో శ్రీ మరకత వారాహి అమ్మవారు శ్రీ మరకత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట శ్రీ ఆంజనేయస్వామి నవగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఉదయం ఏడున్నర గంటలకు 108 కలశంలో స్వామివారి స్వామికి అమ్మవార్లకి మహా ప్రాణం 10 గంటలకు సామూహిక కుంకుమార్చన మధ్యాహ్నం ఒంటిగంటకు హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదములు ఉత్తరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రదోషకాల పూజలు ధాన్యపాల పుష్ప అన్న ఆదివాసముల హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ అతి వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దొడ్ల పోలయ్య, కార్యదర్శి డి రాంబాబు, కోశాధికారి కంతటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు కాప వెంకటేశ్వర్ రావు, సంయుక్త కార్యదర్శి కాప శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఉప్పల శ్రీనివాస్, మందలపు నరసింహారావు, అవినాష్ నాయక్, గౌతం నాయక్, వేణుగోపాల్ శ్రీనివాస్ సురేందర్ తో పాటు ఆలయ ప్రధాన అర్చకులు కురవి నాగేశ్వర శర్మ, కొరవి రాజేశ్వర శర్మ,తాండ్ర నాగేశ్వర శర్మ తో పాటు 18 మంది రిత్వికులు పాల్గొన్నారు.



# సింగరేణి భాగస్వామ్యం కోరిన సి.బి.ఎల్ ప్రతినిధులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

బ్రెజిల్ దేశంలో లిథియం మైనింగ్ లో భాగస్వామ్యం కోరుతూ సింగరేణికి ఆహ్వానం పలికింది. సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా సి.బి.ఎల్ కంపెనీ ప్రతినిధుల బృందం బుధవారం కలిసినట్లు ప్రకటన విడుదల చేశారు. సి.బి.ఎల్ (కంపాన్హియా బ్రసిలీరా డి లిటియో) బోర్డు డైరెక్టర్ డేనియల్ లెమే, సి.బి.ఎల్ సీ.ఈ.వో వినీసియస్ అల్వారెంగా తమ కంపెనీ వివరాలను తెలియజేశారు. బ్రెజిల్ దేశంలో ఇప్పటికే తాము లిథియం మైనింగ్ చేపట్టామని, సింగరేణి సంస్థ కీలక ఖనిజాల పట్ల ఆసక్తితో ఉన్న నేపథ్యంలో తమ కంపెనీలో భాగస్వామి అయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బృందం వివరించారు. తాము సింగరేణితో పాటు దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు ప్రపంచంలో లిథియం కీలక ఖనిజానికి ఉన్న ప్రాధాన్యత, వ్యాపార కోణంలో ఉన్న లాభదాయకత గురించి వివరించారు. సింగరేణి సంస్థకు సంబంధించిన వివరాలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతమ్ పోట్రు వివరించారు. బ్రెజిల్ దేశంలో కీలక ఖనిజ అవకాశాలను, లాభదాయకత తదితర అంశాలను తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొన్నారు.



# జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ బట్టు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన రమేష్ బట్టు దాదాపు ఐదు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, దళితుల అభ్యున్నతకు పాటుపడ్డాడు దానికి కారణంగా బిజెపి పార్టీ ఆయన సేవలను గుర్తించి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ..నాకు ఈ పదవి రావడానికి ప్రధాన కారణం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుపీక్కి నాగేంద్ర, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు తగరం సురేష్ అని వారికి నా కృతజ్ఞతలు అన్నారు.గ్రామస్థాయి కార్యకర్తగా ఉన్న నన్ను జిల్లాస్థాయి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించడం నాకు చాలా సంతోషంగా ఉందని పార్టీ ఆదేశాలు ఏమైనాప్పటికీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,దళితుల అభ్యున్నతకు నా వంతు కృషి చేసి పార్టీని మరింత ముందు తీసుకెళ్తానన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు : 2019 నుండి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయాలి - తూర్పుగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ డిమాండ్ బుధవారం కొవ్వూరు స్థానిక సంఘ కార్యాలయం నందు జిల్లా కమిటీ సమావేశం వల్లేపల్లి నరసింహ మూర్తి అధ్యక్షుతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తేదీ చెప్పకుండా భవన నిర్మాణ కార్మికులను మభ్య పెట్టేందుకే ఉత్తుత్తి ప్రకటనలు కూటమి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిలుపుదల చేసిన 2019 నుండి పెండింగ్లో ఉన్న క్లయిములకు పరిహారాలను కార్మికులకు చెల్లించాలని, గత ఆరేళ్లలో అర్హులైఉండి పథకాలు పొందని భవన నిర్మాణ కార్మికులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, 50 ఏళ్లు వయసు దాటిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి సంక్షేమ బోర్డు నిధుల నుండి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు నిలిపివేస్తూ 2020లో ఇచ్చిన 1214 మెమో సర్కులర్ రద్దు ఉతర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ తక్షణం తమ గుర్తింపు కార్డులను రెన్యువల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని చలో కలెక్టరేట్లకు నిర్మాణ




కార్మికులను తరలిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బి.భద్రం ఏ.శ్రీనివాస్ యు కేథర్ కల్లేపల్లి తాతారావు ప్రకాష్ రాగోలు శ్రీను మాణిక్ రెడ్డి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వీర అభిమాని రచ్చుమర్రి సంఘటీ సురేష్

మంత్రాలయం, ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

మంత్రాలయం:ఆంధ్రప్రదేశ్మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పులివెందుల లో ఆయన స్వగృహంలో మంత్రాలయం మండలం రచ్చుమర్రి సంఘటీ సురేష్ రాంపురం రెడ్డి సోదరులు వైసిపి రాష్ట్ర కార్య నిర్వహక కమిటీ సభ్యులు వై.సీతా రామిరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి, వైసిపి యువ నాయకులు వై.ధరణి ధర్ రెడ్డి వారి ప్రోత్సాహంతో మరియు సహకారంతో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అలాగే రాబోవు కాలంలో మంత్రాలయం నియోజకవర్గం లో వైసిపి పార్టి తరపున వై.బాలనాగి రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి ఐదవ సారి ఎమ్మెల్యే గా చేసేంతవరకు నేను నాతో పాటు నా టీమ్ సభ్యులు కూడా ఎల్లవేళలా కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.రోషన్, కృష్ణ రెడ్డి, కే.గణేష్, కృప రెడ్డి,యుగంధర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, నారాయణ రెడ్డి, భూషణ్ రెడ్డి, అమర్ రెడ్డి,నవీన్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తోట రామకృష్ణ కు అభినందనలు తెలిపిన వైసీపీ నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన తోట రామ కృష్ణ కు నియోజకవర్గ వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామాశీ లో బుధవారం తోట రామకృష్ణ స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మరింత ఉన్నంత పదవులు ఆశించాలని నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు తోట రామకృష్ణకు ఆశీస్సులు అందజేశారు. తోట రామకృష్ణ కలిసిన వారిలో తూర్పు గోదావరి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంద్రోతు సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జట్టా ఏడుకొండలు, కొవ్వూరు మండల అధ్యక్షులు వేంపాటి సురేష్ , తూర్పుగోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, మద్దిపాటి సురేష్ , చాగల్లు వైఎస్ఆర్సిపి నాయకులు ముద్రగడ భగవాన్ కొవ్వూరు మండలం మహిళా అధ్యక్షురాలు తులసి, తాళ్లపూడి మండలం మహిళా నాయకురాలు మమతా, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, కొవ్వూరు మాజీ ఏఎంసి డైరెక్టర్ సుంకర రంగబాబు, ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం వైస్ ప్రెసిడెంట్ వనిమిరెడ్డి శ్రీను, నాయకులు నల్లాకుల వేణు గోపాలకృష్ణ,




కోడి గంగారావు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి వారి కుమారులు మాజీ సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, కొండబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ జయప్రదం

కర్నూల్. ఫిబ్రవరి25 నీలగిరి వార్త

ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ హత్యను నిరసిస్తూ కర్నూల్ నగరంలోని అంబేద్కర్ భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిరసన సభకు ఉద్దేశించి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాది పోగు నవీన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపా అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసం సువర్ణ రాజు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు అడ్డాకుల నాగేశ్వరి మాదిగలు మాట్లాడుతూ బొందిమడుగుల రమేష్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అలాగే ఐదు ఎకరాల పొలం ఇవ్వాలని అలగే ఫాస్ట్ ట్రాక్ కోర్టు, కోటి రూపాయల ఎక్స్గ్రేషియా బాధిత బొందిమడుగుల రమేష్ కుటుంబానికి రక్షణ కల్పించాలని ఇప్పటికైనా ఇలాంటి హత్యలు ఎస్సీలపై పునరావృతం కాకుండా చూసుకోవలసిన



బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని అందువలన ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను దారి తప్పకుండ చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజల సంఘాల నాయకులు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల నేపాల్, మునిగా నాగేష్, మీనిగా జయన్న, కృపయ్య, ఆశీర్వాదం, మునప్ప,రాజేష్ ,ఈరన్న, సుధాకర్,టైలర్ రాముడు,శాంతి రాజు, ప్రకాశం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల వ్యాపారస్తులతో మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి


కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో పాల విక్రయాలు నిర్వహించే వ్యాపారస్తులు తగిన జాగ్రత్తలను పాటించి స్వచ్ఛమైన నాణ్యతతో కూడిన పాలన మాత్రమే విక్రయించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సేవించి పలువురు మరణించిన ఘటన నేపథ్యంలో బుధవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కొవ్వూరు పట్టణంలోని పాల కేంద్రాలు, వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో కల్తీ పాల సంఘటన దురదృష్టకరమని మరణించిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం వ్యాపారస్తులతో మాట్లాడుతూ పాలు శరీర దారుణ్యానికి ఎంతో మేలు చేస్తాయని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారని అటువంటి పాలను కల్తీ కి పాల్పడి విక్రయించడం దుర్మార్గపు చర్యాని అన్నారు పట్టణంలో వ్యాపారాలు నిర్వహించేవారు స్వచ్ఛమైన నాణ్యతతో కూడిన పాలను విక్రయించాలని నిలువ పాలను విక్రయించరాదని తెలిపారు వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ ద్వారా ట్రేడ్ లైసెన్సును తప్పనిసరిగా పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని పాల వ్యాపారస్తులు, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# తాళ్లపూడి మండల ఓటర్ లిస్టు రెడీ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం ఎన్నికల హడావుడి మొదలు అవ్వనుంది. తాళ్లపూడి మండలం అసెంబ్లీ ఎన్నికల జాబితా ప్రకారం గ్రామాల వారి వార్డు, డివిజన్ లు గా విభజించే ప్రక్రియ మొదలు పెట్టినట్లు ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఎంపీడీఓమాట్లాడుతూ తాళ్లపూడి మండల జనాభా 42వేల వరకు వుంటుందని మార్చ్ 9 లోపు డివిజన్లు గా ఏర్పాటు చేసి, ఉన్నతాది కారులకు పంపుతామమని తెలిపారు. మార్చ్ 9 తరువాత ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ చేస్తామని వెల్లడించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులు ఒప్పులు మార్చుకోవచ్చని తెలిపారు. ఈ లోపు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ కొన సాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న అద్వర్యం లో పలు గ్రామల కార్య దర్శులు ఓటర్లిస్ట్ విభజించే ప్రక్రియ చేపట్టారు.



# శ్రీ మారమ్మ దేవమ్మ దేవర ఉత్సవాల్లో పాల్గొన్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదిప్ రెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 25 నీలగిరి వార్త

మంత్రాలయం మండల పరిధిలోని 52 వ బసాపురం గ్రామంలో శ్రీ మారమ్మ దేవమ్మ దేవర మహో త్సవాలు ఘనంగా జరిగాయి.ఈ దేవర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు జి.బీమి రెడ్డి, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సుభిక్షంగా ఉండాలని అలాగే రైతులకు పాడి పంటలు బాగా పండాలని ఆయన మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.





# విరోష్ ప్రీమియర్ లీగ్ సెలబ్రేషన్స్

ఫిబ్రవరి 26న గురువారం విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. తాజాగా ఈ తేదీని అధికారికంగా ప్రకటించారు. మంగళవారం మెహందీ, సంగీత్ సందడిగా జరిగినట్లు తెలుస్తోంది. సంగీత్‌లో విజయ్, రష్మిక కలిసి నటించిన సినిమాల్లోని ఫొటోలు, వీరి ప్రేమకథ ఫ్రేమ్‌లతో డెకరేషన్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలను అధికారికంగా షేర్ చేయాలని కోరుతూ అభిమానులు వీరిద్దరినీ ట్యాగ్ చేస్తున్నారు. సంగీత్‌లో భాగంగా ఇరు కుటుంబాలు సరదాగా 'విరోష్ ప్రీమియర్ లీగ్'ను సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోను విజయ్ దేవరకొండ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. క్రికెట్ బ్యాట్, సిల్వర్ మెడల్‌పై ఫిబ్రవరి 26 అని రాసి ఉండడంతో పెళ్లి తేదీని ఇలా డిఫరెంట్‌గా ప్రకటించారని అభిమానులు సంబరపడుతున్నారు. ఈరోజు హల్దీ వేడుక జరగనుంది. ఉదయ్‌పుర్‌లోని మెమెంటోస్ హోటల్‌లో జరగనున్న వీరి పెళ్లికి ఇండస్ట్రీలోని ప్రముఖులతో పాటు వ్యాపారవేత్తలు కూడా హాజరుకానున్నారు. దీంతో ఉదయపుర్ విమానాశ్రయం అతిథులతో కళకళలాడుతోంది. తరుణ్ భాస్కర్, రాహుల్ రవీంద్రన్, ఈషా, శ్రావ్యా వర్మ, ఆషిక రంగనాథ్, అనిల్ అంబానీలతో పాటు మరికొందరు సెలబ్రిటీలు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య



తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి తమన్నా భాటియా వెల్లడి



నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.




# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్

ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.




# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.